**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : **24.07.2015**
విజయవాడ

# మున్సిపల్ కార్మికులపై లాఠీ ఛార్జి, అరెస్టులకు ఖండన

రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు కనీస వేతనాల కోసం గత 15రోజులుగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా ఈ రోజు జరిగిన కలెక్టరేట్ల ముట్టడి సందర్భంగా పోలీసులు లాఠి ఛార్జి, అరెస్టులకు పాల్పడటాన్ని సిపియం రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం నిర్బంధ చర్యలు విడనాడి తక్షణం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నది.

ఈ రోజు మున్సిపల్ కార్మికుల జెఏసి జిల్లా కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చింది. దానికి సిపియం, సిపిఐ, వైఎస్సార్‌సిపి తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి. విజయవాడలో పోలీసుల తోపులాటలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మరొక ఎనిమిది మంది గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. కడపలో జరిగిన లాఠీ ఛార్జిలో తీవ్రంగా గాయపడిన ఆర్. శ్రీను అనే కార్మికుడి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. కడపలో మరో 25మందికి గాయాలయ్యాయి. నెల్లూరులో జరిగిన లాఠిచార్జిలో ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. పలు జిల్లాల్లో కార్మికులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టులు, లాఠి ఛార్జి లాంటి నిర్బంధ చర్యలతో మున్సిపల్ కార్మికుల సమ్మెను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం దారుణం. కార్పొరేట్లకు వందలకోట్లు సంతర్పణ చేసి, తన ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసే ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచకపోవడం దుర్మార్గం. ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్ కార్మిక జెఏసితో చర్చించి సమస్య పరిష్కారానికి చర్య తీసుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

ఆర్. లక్ష్మయ్య

**(ఆర్. లక్ష్మయ్య)**
ఆఫీసు కార్యదర్శి